---

ఔను నిజం నువ్వంటే నాకిష్టం, ఈ నిమిషం గుర్తించా ఆ సత్యం..

చలి పరదా ఇక నిలవదుగ, తెలుసుకదా అహ ఆఆ..

తెలిసిందే అడగాలా..

అడగందే అనవేలా..

చెవిలో ఇలా చెబితే చాలా ||ఔను నిజం||

కసిరేస్తున్నా మనసుకు వినపడదో మో, విసిరేస్తున్నా నినువిడి వెనకకి రాదేమొ

నిదరోతున్నా ఎదురై కనపడతావేమొ, కదలాలన్నా కుదరని మెలి పెడతావేమొ

అంతగా కంట చూడనని మొండికేస్తే తప్పేమొ

ఒంటిగా ఉండనీయనని ముందు కొస్తే ముప్పేమొ

మన సలహా మది వినదుకద, తెలుసుకద ఆ ఆ

తెలిసే ఇలా చెలరేగాలా ||ఔను నిజం||

సుడి గాలిలో తెలియని పరుగులు తీస్తున్నా.. జడపూల తో చెలిమికి సమయము దొరికేనా..

యెదరేముందో తమరిని వివరములడిగానా.. యద ఏమందో వినమని తరుముకు రాలేనా..

తప్పుకో కళ్ళుమూసుకుని తుళ్ళి రాకే నా వెంట.. వొప్పుకో నిన్ను నమ్మమని అల్లుకుంటా నే జంట

నడపదుగ నిను నది వరద, తెలుసు కద ఆ ఆ

తెలిసే ఇలా ముంచెయ్యాలా.. ఔను నిజం నువ్వంటే నాకిష్టం..

ఈ నిమిషం గుర్తించా ఆ సత్యం

చలి పరదా ఇక నిలవదుగ, తెలుసుకదా అహ ఆఆ

తెలిసిందే అడగాలా

అడగందే అనవేలా

చెవిలో ఇలా చెబితే చాలా...

www.telugulyrics.org